పాలమూరులో 'ఉపాధి' అంతంతే!

కేంద్రం నిధులను ఇతర అవసరాలకు వాడుతున్న రాష్ట్రం

- పనులు చేయించినట్ట మస్టర్ రికార్డులు
- జిల్లాల్లో ఏటేటా పెరుగుతున్న వలసలు
- దళితులకు పని కల్పించడంలోనూ వివక్ష

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రతినిధి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం చూస్తు పాయస్తోంది. ఈ చట్టం కింద కేంద్రం విడుదలచేస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటోంది. ఎన్ని పనిదినాలు ఇంత వరకు ఉపాధి కింద పనులు చేయించిందన్న విషయాలపై ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో ఉపాధి హామీ పనులు చేయిస్తున్నామని డాంబికాలు పలుకుతోంది. అయితే నిజానికి గ్రామాల్లో పనులు దక్కించుకోవడంలో పేదలు వెనుకబాటు వలసపోవడంలో ముందువరుసలో ఉన్నారు. కరువు జిల్లా ఉమ్మడి పాలమూరులో ఏటారు నెలలుగా 50వేల మందికిపైగా కూలీలు హైదరాబాద్, ముంబాయి, ఆహ్మదాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలసపోయారు.

పాలమూరు ఉమ్మడి జిల్లాలో మూడు నదులున్నా పాలకులు సొగు సీరు పాలించడంలేదు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులు చేయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, వాస్తవంగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. హరితహారం, స్వచ్ఛభారత్ నుంచి వాటికి నిధులు అరు చేసి ఉపాధి కింద

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం తోగిర్యాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

అరు చేసినట్లు లెక్కలు చూపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1.331 గ్రామ పంచాయతీలున్నాయి. 50,040 శ్రామిక్ సంఘాలు, 7లక్షల 04వేల 949 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఏటా 6లక్షల మందికి పనులు కల్పించాల్సి ఉంది. మాములుగా కరువులో సాగు సాగడం లేదు. ఉపాధి చట్టం కింద 15,076 మందికి చూడామే రోజూ పని కల్పిస్తున్నారని, కుటుంబానికి సగటున 36 రోజుల పని కల్పించారు. పని చేస్తానన్న ప్రతి వ్యక్తికి పని కల్పించాలన్న చట్టం స్ఫూర్తిని ఉమ్మడి జిల్లాలో నాయకులు, అధికారులు పాతరేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనుల కోసం రెండేండ్లగా రూ.147.38కోట్లు కేటాయించగా దానిలో సర్కార్ చేయడుతున్న విచిత్ర సంప్రతిని పథకాలు 40 శాతం నిధులను దారి మళ్లించినట్లు తెలుస్తోంది. ఇంకా పని చేసిన కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు ఉమ్మడి జిల్లాలో రూ.కోట్లు పెండింగ్‌లోనే ఉన్నాయి.

అరలవాయువులు ఇలా...

ఉపాధి నిధులను కూలీలకు అరు చేయడం లేదు. స్వచ్ఛభారత్‌లో భాగంగా టాయిలెట్స్ నిర్మాణానికి అరు చేస్తున్నారు. రెండేండ్లుగా హరితహారం కింద మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు సీళ్లగా నిధులు వెచ్చిస్తున్నారు. నెయిలు పూడికతీతకు కేటాయించిన నిధులను అరు చేస్తున్నారు. ఈ పనులకు అరు చేసిన సొమ్మంతా ఉపాధి హామీలో అమలు చేసే మస్టర్లలో జమ చేస్తూ పనిదినాలు లెక్కపడుతున్నారు. ఉపాధి పనులు జరిగే చోట్లలోనూ కూలీలకు కనీస వసతులు కల్పించడం లేదు. మరోపక్క పని ప్రతీశలో కనీసం తాగేందుకు నీటి వసతి, నీడ లేక ఉపాధి కూలీలు పిట్టల్లా రాలుతున్నారు. గుండెపు నెలల్లో 18 మంది చనిపోయినట్లు అధికారులే ధృవీకరించారు. వాస్తవానికి 30 మంది చనిపోయినట్లు చెబుతోంది.

పెరిగిన వలసలు...

ఉపాధి పనులు ఏటా తగ్గుముఖం పడుతుండటంతో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల నుంచి వలసలు పెరిగాయి. చాలా గ్రామాలు భారీ ఆయ్యాయి. ముఖ్యంగా తండాలు, ఎస్సీ, ఎస్టీ పెంటల నుంచి వలసలు ఎక్కువయ్యాయి. నారాయణపేట, ఉట్కూరు, మక్తల్ సీసీ కుంట, ధరూర్, కేటీ దొడ్డి, గోపాల్‌పేట, తెలకపల్లి గ్రామాల నుంచి ఇప్పటికే 50వేల మంది కూలీలు వలసపోయారు. తెలకపల్లి మండలం నగినిగర్ల తెండెక ఎదుకలి లక్ష్మయ్య రెండెకరాల కొయిమ్మాన్ల కరువులో సాగుచేయలేక వలసపోయాడు. ఇదే మండలం పెద్దూరు తెండెక రెప్ప ఆరన్న ఎదురుల కొదుకులు పల్లుర పోయారు. ఖిల్లాఘనపూర్ మండలంలో సుమారు 20తండాల నుండి 3,400 మంది వరకు బతుకెరువుపు వెతుక్కులుటూ పట్టణాలకు పట్టారు. పిల్లలు, వృద్ధులను బుద్ధ వద్ద వదలి రుపులు వలసకాట పయనమ్యారు. జారారా, కోయిలసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతవాసులూ వలసలు పోవడం గమనార్హం.

దళితుల పట్ల వివక్ష...

పని ఇచినా ప్రని వ్యక్తికి ఉపాధి చూపాలనే నిబంధన ఉంది. ప్రతి సీజన్‌లో కూలీకి కనీసం వంద రోజుల పని కల్పించాలి. పాలమూరు వంటి కరువు జిల్లాలో ఉపాధి చట్టాన్ని మరింత పకర్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత నాయకులు, అధికారులపై ఉంది. కాని వారు పట్టించుకోవడం లేదు. రోజు కూలి రూ.400కు పెంచాలి. పనిచేసే చోట్ల వసతులు కల్పించాలి. అయినవట్టికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికితోడు ఎస్సీల పట్ల వివక్ష మాపుతూనారు. దళితులకు పని కల్పించడం లేదు 'ఆరు తెలంగా పని రావాలని ఆదుగుతున్నా 'మా ఊర్లో మీకు లు ఉపాధి పనులు ఇవ్వమని' అధికారులు, సిబ్బంది చారం రోజుల్లో పని కల్పిస్తామని సిబ్బంది దబాయిస్తారు. అంచనలంగా పనులు పోతే కూలి చెల్లించ చరం లేదు. ఎలాచి కింద బిల్లు బూడా ఇంతవరకూ రాలేదు' అని నాగర్‌కర్నూల్ జల్లా తెలకపల్లి మండలం నదగర్ల గ్రామానికి చెందిన వెంకటమ్మ వాపోయారు.

బిల్లులు సక్రమంగానే ఇస్తున్నాం...

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నాం. ఆకొంద్ల బ్యాంకి కాలోపడంలతో కొంతమందికి బిల్లులు రాని మాట వాస్తవమే. పని ప్రతీశలో కనీన వసతుల ఏర్పాటుకు భూమి చేస్తున్నాం పెంట్లు, వర్షపునీడ్ బాట్లిలు ఉపాధి కేంద్రాలకు త్వరలోనే పంపిణీ చేస్తాం.

-శ్యామల, పీడీ, తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జల్లా

Dr.Reddy's

ప్రకటన

[illegible] 29 జూన్, 2017 [illegible] 10.30 [illegible] 11-6-841, [illegible] 31 మార్చి 2017 [illegible] 1,33,00,000/- [illegible] 4,00,000/- [illegible] 1,29,00,000/- [illegible] 31 మార్చి 2017 [illegible] 1,29,00,000/- [illegible] 1,29,00,000/- [illegible] 1,29,00,000/-